# నిర్మాణాత్మక మూల్యాంకనం – II

## 8వ తరగతి – తెలుగు

మార్కులు – 20
సమయం – 45 ని॥

జెడ్.పి.హెచ్.ఎస్,ఎస్.అన్నవరం.

1. కింది కవిత చదివి నాలుగు ప్రశ్నలు తయారు చేయండి. 4 మా॥

పర్వతం ఎవడికీ వంగి సలాం చేయదు
సముద్రం ఎవడి కాళ్ళ కిందా మొరగదు
నేనింతా పిడికెడు మట్టే కావచ్చు
కానీ కలమెత్తితే నాకు
ఒక దేశపు జెండాకున్నంత పొగరుంది.

2. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా॥

అ) లఘు రూప సమాధాన ప్రశ్నలు 2×2 = 4 మా

1. వాక్కే మనిషికి నిజమైన అలంకారమని ఎలా చెప్పగలవు?
2. ప్రపంచమంతా భాగ్యంతో ఎప్పుడు వర్ధిల్లుతుంది?

ఆ) వ్యాసరూప సమాధాన ప్రశ్న. 1×4 = 4 మా

1. 'సమర్థులకు క్షమ అవసరం' వివరించండి.

3. పదజాలం 4 మా॥

1. కింది వాక్యంలో సమానమైన అర్థాన్నిచ్చే పదాలు కింద గీత గీయండి.
మిడుతలు చిచ్చు పైకి ఎగిసి పడ్డాయి. అడవిలో వహ్ని రగులుతుంది.
2. కింది పదానికి వ్యతిరేక పదం రాసి, ఆ రెండు పదాలతో సొంతవాక్యం రాయండి.
కీర్తి –
3. 'కరం' పదానికి నానార్థాలు రాయండి.
4. 'బంగారం' పదానికి పర్యాయ పదాలు రాయండి.

4. భాషను గురించి తెలుసుకుందాం 4 మా॥

1. రెండైన గంటలు – విగ్రహ వాక్యాన్ని సమాస పదంగా కూర్చండి.
2. నాలుగు వేదాలు – పదానికి విగ్రహ వాక్యం రాసి, సమాసం పేరు రాయండి.
3. మాధురి తోటకు వెళ్ళింది. మాధురి పువ్వులు కోసింది. (సంశ్లిష్ట వాక్యంగా రాయండి)
4. రమ అందమైనది. రమ తెలివైనది. (సంయుక్త వాక్యంగా రాయండి)

Scanned by CamScanner